# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- మన్ననలు పొందుతున్న జగనన్న కంటి వెలుగు పథకం
- కంటివైద్య పరీక్షల్లో జిల్లాలో డోన్‌కు అగ్రస్థానం

డోన్: సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న పెద్దల సూక్తికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రాముఖ్య తనిస్తుంది. కంటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేప ట్టింది. ప్రభుత్వాసుపత్రుల్లో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాలు ఏర్పాటు చేసింది. వైద్యులు ప్రతిరోజూ ఎంతో మందికి కంటి పరీక్షలను నిర్వహిస్తున్నారు. అవసరం మేరకు మందులు పంపిణీ చేస్తున్నారు. కంటి అద్దాలు కూడా ఉచితంగా అందజేస్తుండడం తో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శస్త్ర చికి త్సలు అవసరమైన రోగులను కర్నూలు డాక్టర్ శివా రెడ్డి ప్రభుత్వ కంటి వైద్యశాలకు రెఫర్ చేస్తున్నారు. స్థానిక వైద్యులు. అదేవిధంగా జగనన్న కంటివె లుగు పథకం కింద వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థు లకు కంటి పరీక్షలు చేస్తున్నారు వైద్యులు.



డోన్ ప్రభుత్వ వైద్యశాల



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం(ఫైల్)

**జిల్లాలో డోన్ అగ్రస్థానం**

డోన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రం కంటి పరీక్షలు, ఉచితంగా కంటి అద్దాల పంపిణీలో నంద్యాల జిల్లా లోనే అగ్రస్థానంలో నిలిచింది. ఆప్తాలమిక్ వైద్యు రాలు డాక్టర్ సావిత్రి, కంప్యూటర్ ఆపరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిరోజూ 50 నుంచి 60 మంది రోగులకు కంప్యూటర్ ద్వారా కం టి వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. గత సంవ త్సరం మార్చి నుంచి ఈ ఏడాది మార్చి ఆఖరుకు దాదాపు 6వేల మందికి కంటివైద్య పరీక్షలు నిర్వ హించి 5,695 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.

**నిరుపేదలకు వరం**



కంటి పరీక్షలు చేయించుకునేందుకు గతంలో కర్నూలు, నంద్యాల లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. పేదలకు ఎంతో వ్యయప్రయా సాలతో ఇబ్బందిగా ఉండేది. ప్రభుత్వాసుపత్రుల న్నింటిలోనూ ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల ద్వారా పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం నిరుపేదలకు వరం లాంటిది.
– నాగరత్నమ్మ, శ్రీనివాసనగర్, డోన్.

**అంకితభావంతోనే సాధ్యమైంది**



సీఎం ఈ–ఐ కేంద్రం ద్వారా అన్నిరకాల కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంలో జిల్లాలోనే అగ్రస్థానంలో ఉన్నాం. సిబ్బంది అంకితభా వంతో విధులు నిర్వహించడం వల్లే ఇది సాధ్య మైంది. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి కర్నూలు డాక్టర్ శివారెడ్డి ప్రభుత్వ కం టి వైద్యశాలకు రెఫర్ చేస్తున్నాం.
–డాక్టర్ భాగ్యలక్ష్మి, ఆప్తాల్మిక్ వైద్యురాలు, డోన్.

**ఆర్థిక వెసులుబాటు**



రకరకాల రుగ్మతల ద్వారా కంటిచూపు సన్నగిల్లిన నా లాంటి వృద్ధులకు ఉచితంగా పరీక్షలు, మందుల పంపిణీ, అద్దాలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నాం. మాలాంటి పేదలకు ఈ వైద్య విధానం ఆర్థికంగా ఎంతో వెసు లుబాటు కలిగిస్తుంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.
– లక్ష్మీనరసమ్మ, పాతపేట, డోన్.

## క్లుప్తంగా

### విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేస్తున్న ఎంపీడీఓ

సంజామల(కోవెలకుంట్ల): మండల కేంద్రం సంజామల బీసీ బాలుర వసతి గృహం పదవ తరగతి విద్యార్థులకు శనివారం పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ ఏడాది పబ్లిక్ పరీ క్షలను దృష్టిలో ఉంచుకుని ఎంపీడీఓ విజయకు మార్‌రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి విద్యా ర్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి మునిరాజు పాల్గొన్నారు.

### ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బనగానపల్లె: మండలంలోని యాగంటిపల్లె గ్రామ సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీ కే)లో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్కిల్ హబ్ ఆధ్వర్యంలో అసోసియేట్ డేటా ఎంట్రీ ఆప రేటర్ కోర్సుకు అర్హులైన అభ్యర్థులు దరఖా స్తులు చేసుకోవాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి శనివారం తెలిపారు. ఇంటర్ చదివిన వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వా రికి మూడు నెలల ఉచిత కంప్యూటర్ శిక్ష ణతో పాటు ఉపాధి అవకాశం కల్పించను న్నట్లు ధనలక్ష్మి తెలిపారు.

### వీల్‌చైర్ అందజేత



వీల్ చైర్‌ను అందిస్తున్న దృశ్యం

డోన్ టౌన్: స్థానిక కొండపేటకు చెందిన దివ్యాంగురాలు పాలారి లక్ష్మీదేవికి శనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ సంస్థ వీల్ చైర్‌ను అందించింది. ఈ మేరకు శనివారం కౌన్సిలర్ దైవ్ర నాగేం ద్ర సమక్షంలో క్లబ్ లక్ష్మీదేవికి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కాంతమ్మ, సభ్యులు శైలజ, సుధలక్ష్మి, శ్రీవల్లి,ఉమ తదిత రులు పాల్గొన్నారు.

### పది పరీక్షలు రాసేందుకు ఉచిత ప్రయాణం

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు డీఎం తిరు పతయ్య తెలిపారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ సోమవారం నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సౌకర్యం కల్పించనున్నారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు కండక్ట ర్‌కు ఒరిజినల్ హాల్‌టికెట్ చూపించాల్సి ఉం టుందన్నారు. పది పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ నెల 3 నుంచి 18వ తేదీ వరకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉంటుందని తెలిపారు.

### దోబీ ఘాట్‌లో బోరు ఏర్పాటు



పూజలు నిర్వహిస్తున్న వెంకటసుబ్బారెడ్డి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుంలో పోలిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవా సమితి తరఫున రజకుల సౌకర్యార్థం దోబీ ఘాట్‌లో బోరు ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం ట్రస్ట్ చైర్మన్ పోలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పూజలు నిర్వ హించి బోరును ప్రారంభించారు. గ్రామంలో ట్రస్ట్ తరఫున సేవా కార్యక్రమాలు ప్రారంభిం చడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

### ఘనంగా వసంతోత్సవం

డోన్ టౌన్: శ్రీరామ నవమి పండుగ ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని గోసానిపల్లెలో ఘనంగా వసంతోత్సవం జరిగిం ది. యువత రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. అదేవిధంగా శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు.

### సన్మానం

బనగానపల్లెరూరల్: మండలంలోని పలు కూరు బీరప్పస్వామి దేవాలయంలో శనివారం బీరప్ప డోలు వాయిద్య గురువు మద్దిలేటిని జేబీకే సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కురవ సుబ్బరాయుడు, మహేష్, కురువ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

అవుకు: తనపై దాడికి పాల్పడిన దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి కోరారు. మండల కేంద్రం అవుకులోని చల్లా కార్యాలయంలో శుక్రవారం తనపై దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి దాడికి పాల్పడడం అన్యాయమని శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చల్లా శ్రీలక్ష్మి ఖండించారు.

### వైభవంగా చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు



జ్యోతులతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

సంజామల: మండల కేంద్రం బేతంచెర్లలో వెలసిన చౌడేశ్వరీదేవి తిరునాల సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి ప్రారంభమైన జ్యోతి ఉత్సవాలు శనివా రం ఉదయం వరకు సాగాయి. అమ్మవారికి మహి ళలు బోనాలు సమర్పించి మొక్కులను చెల్లించు కున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గౌరి హుస్సేన్‌రెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, రామ స్వామి, శేఖర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, శంకరయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు నిబంధనలు

బేతంచెర్ల: రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా వాహ నాలు నడిపితే కేసుల నమోదుతోపాటు జరిమానా విధిస్తామని డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాం తి కుమార్ హెచ్చరించారు. అధిక లోడుతో వెళ్తున్న టాక్స్ చెల్లించని మూడు ట్రాక్టర్లు, రెండు లారీలపై కేసులు నమోదు చేసి రూ. 1.87,160 లక్షల జరి మానా విధించినట్లు ఆయన తెలిపారు.

### కిటకిటలాడిన మద్దిలేటయ్య ఆలయం

బేతంచెర్ల: వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నర సింహస్వామి ఆలయం శనివారం భక్తజనంతో కిటకిటలాడింది. ఉమ్మడి కర్నూలు జిల్లాతోపాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి , అమ్మవార్లకు అభిషేకం, ఆకుపూజ, కుం కుమార్చన తదితర పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. సేవా టికెట్లు, లడ్డు ప్రసా దం, గదుల బుకింగ్, అన్నదానం చందాలు, గం డాదీపం, విరాళాలు, కల్యాణ కట్ట తదితర సేవల ద్వారా రూ. రూ.6,04,406 ఆదాయం సమకూ రిందని ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ సీతా రామచంద్రుడు తెలిపారు. అలాగే స్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి డోన్ పట్టణానికి చెం దిన రామ మద్దయ్య యాదవ్, సుజాత దంప తులు రూ.60 వేలు విరాళంగా అందజేశారు.

### ఇంటి పన్ను వసూలులో మొదటి స్థానం

బేతంచెర్ల: స్థానిక నగర పంచాయతీకి సంబంధిం చిన ఇంటి పన్ను వసూల్లో రాయలసీమ రీజియ న్‌లో బేతంచెర్ల నగర పంచాయతీ మొదటి స్థానంలో నిలిచిందని చైర్మన్ చలం రెడ్డి, కమిష నర్ రమేష్ బాబు తెలిపారు. 2021–22, 2022– 23 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు రూ.1, 80 కోట్లు ఉండగా రూ. 1.75 కోట్లు వసూలు అయ్యిందని, మరో రూ. 5లక్షలు మాత్రమే చేయాల్సి ఉందన్నారు. రాయలసీమ రీజినల్ పరి ధిలోని 42 మున్సిపాలిటీల్లో బేతంచెర్ల నగర పంచా యతీలో 97.30 శాతం వసూలు చేశామన్నారు. పట్టణ ప్రజలు, నగర పంచాయతీ సిబ్బందికి చైర్మన్, కమిషనర్ అభినందనలు తెలిపారు.

### రైతుల వివరాలు సేకరించండి

డోన్ టౌన్: వచ్చే ఖరీఫ్ సీజన్‌లో సజ్జ, కంది, వేరు శనగ పంటలు సాగు చేసే రైతుల వివరాలు, విస్తీర్ణం వివరాలను వంటేర్లు సేకరించి అంద జేయాలని వ్యవసాయ అసిస్టెంట్ వెంకట్రాముడు తెలిపారు. మండలంలోని వెంకటాపురం రైతు భరోసా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆయా పంటలు సాగు చేపట్టే రైతుల వివరాలను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో విత్త నాలు సిద్ధం చేస్తామన్నారు.

### పేదలకు ఆర్థిక సాయం

బనగానపల్లె: వసుధ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మం ది పేదలకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నం ద్యాల జిల్లా అధ్యక్షులు బంగారురి శేషయ్య ఆర్థిక సాయం చేశారు. శనివారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో ఆయన పేదలకు రూ. 30 వేలు అందజేశారు. కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శివదం ద్రయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగేంద్రకుమార్, నాయకులు కాసుల జంగంశెట్టి, భరతుడు, బీసిమళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### ఒత్తిడికి దూరంగా ఉండాలి

బనగానపల్లెరూరల్: విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి దూరంగా ఉండాలని మాన సిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ కిశోర్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని టంగు టూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థులకు విద్యా మనోవికా సంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువాలని సూచించారు. కార్యక్రమం లో స్కూల్ హెచ్ఎం పర్వీన్‌బాను, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

### హోరాహోరీగా బండ లాగుడు పోటీలు

డోన్ టౌన్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా పట్టణ సమీపంలోని కొట్టాలచెరువులో వృద్ధ(సున్నం బట్టీలు)శనివారం నిర్వహించిన రాతి దూలం పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రథమ, ద్వితీ య, తృతీయ స్థానాల్లో వరుసగా పాణ్యం మం డలం సుబ్బరాయుని కొత్తూరు గ్రామానికి చెందిన సుబ్రమణ్యంరెడ్డి వృషభాలు, తెలంగాణ రాష్ట్రం లింగాల మండలం రామవరం గ్రామానికి చెందిన అక్షరారెడ్డి వృషభాలు, నాలుగవ స్థానంలో అనం తపురం జిల్లాకు చెందిన ఆదినారాయణ వృషభా లు నిలిచి రూ. 50వేలు, రూ. 40వేలు, రూ. 30వేలు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో తెలంగాణాకు చెందిన కంచె రాము వృషభాలు, ప్యాపిలి మండలం ఓబులదేవ రపల్లెకు శ్రీనివాసులు వృషభాలు, ప్యాపిలికి చెం దిన ఈశ్వర్ వృషభాలు నిలిచి యజమానులు వృష భరాజములు గెలుపొందాయి. రూ. 20వేలు, రూ.10వేలు, రూ. 5వేలు గెలుచుకున్నాయి.

### 5న ఆసరా ఉత్సవాలు

కొలిమిగుండ్ల: పొదుపు మహిళలకు సంబంధించి మండల స్థాయిలో నిర్వహించే వైఎస్ఆర్ ఆసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో వైకేపీ సీసీలు, వీఓఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 5న వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వ హిస్తున్నామని, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని చెప్పా రు.అన్ని గ్రామాల నుంచి గ్రామైక్య సంఘాల మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు.

### 6న డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

డోన్ టౌన్: ఈ నెల 6వ తేదిన జరుగనున్న డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల గడువు శనివారం ముగిసింది. ఈ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు కుమారస్వామి రేగటి రాజశేఖర్‌రెడ్డి తిరిగి ఆ స్థానానికి పోటీ చేస్తుండగా ప్రత్యర్థిగా సీనియర్ న్యాయవాది కల్లా మహేశ్వరరెడ్డి బరిలో నిలిచారు. ప్రధాన కార్యదర్శి స్థానానికి శేషయ్యనరావు, కృష్ణ ప్రసాద్, కోంరింటాలి స్థానానికి మంగమూరి శ్రీనివా సులు, పురిపాటిమీదర్ మధ్య పోటీ జరుగనుంది. రెండు స్థానాలు ఏకగ్రీవం: డోన్ బార్ అసోసియే షన్ ఉపాధ్యక్షులుగా వాల్మీకి శివరామకృష్ణ, సహాయ కార్యదర్శిగా బాల రంగడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది ఆలా శ్రీధర్ శనివారం తెలిపారు. వీరిని న్యాయవాదులు పూల మాల లతో సత్కరించి అభినందనలు తెలిపారు.

### ఏటీఎంలు ఖాళీ!

డోన్ టౌన్: ఒకటో తారీఖు, బ్యాంక్‌లకు వరుస సెలవుల నేపథ్యంలో ఏటీఎంలు ఖాళీ అయ్యాయి. పట్టణంలోని ప్రధాన స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌ల వద్ద ఉన్న ఏటీఎంలలో డబ్బులు మధ్యా హ్నానికే నో క్యాష్ బోర్డులు వెలిశాయి. దీంతో దాదాపుగా అనంతపురం జిల్లా వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా సెలవు నేపథ్యంలో ఖాతాదారులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ముందస్తు జాగ్రత్తగా బ్యాంక్ అధికారులు ఏటీఎం మిషన్లలో డబ్బులు సరిపడే విధంగా డిపా జిట్ చేయనందునే ఈ పరిస్థితి నెలకొందని ఖాతాదారులు ఆవేదన వెలిబుచ్చారు.

### 5 నుంచి మల్కీ రహీం ఉరుసు



సయ్యద్ మల్కీ రహీం స్వామి సమాధి

డోన్ టౌన్: మండల పరిధిలోని పెద్ద మల్కాపురం లో ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు సయ్యద్ మల్కీ రహీం స్వాముల ఉరుసు మహోత్సవాలు నిర్వహి స్తున్నట్లు గ్రామ పెద్దలు శనివారం తెలిపారు. 5వ తేదీన గంధం, 6న ఉరుసు, 7న కిస్తీ, 8న తేదీన జార్జల కార్యక్రమంతో ఉరుసు మహోత్సవాలు ముగుస్తాయన్నారు.

**వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

ఉరుసు సందర్భంగా గ్రామంలో 6వ తేదీ రాత్రి నాటక ప్రదర్శనలు, 7వ తేదీ రాత్రి సినీ ఆర్కెస్ట్రా భక్తుల వినోదం కోసం ఏర్పాటు చేశామని గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే 6వ తేదీన నాలుగు పళ్ల లోపు ఎద్దులకు రాతి దూలం పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. విజేత వృషభరాజ యజమానులకు వరుసగా రూ. 30వేలు, రూ. 20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.7వేలు, రూ.6వేలు, రూ.5వేలు బహుమతులు అందజేస్తామన్నారు. 7వ తేదీ ఉదయం గుండు ఎత్తే పందెం నిర్వహించి విజేతలకు రూ. మొదటి బహుమతిగా రూ.3116, రెండవ బహుమ తిగా రూ.2116 ప్రదానం చేస్తామని తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పోషకాలతో తయారు చేసిన వంటకాలను పరిశీలిస్తున్న అధికారులు

సంజామల(కోవెలకుంట్ల): పౌష్టికాహారంతో చిన్నా రులు, గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యవం తులుగా ఉంటారని ఎంపీపీ పాలా రమాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రం సం జామల వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహిం చారు. కార్యక్రమానికి ఎంపీడీఓతోపాటు ఐసీడీఎస్ ఏసీడీపీఓ పద్మావతి, ఎంపీడీఓ విజయకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుండం రాజేశ్వరమ్మ, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, డాక్టర్ వినోద్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి, ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ కాంత తదితరులు హాజర య్యారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెం దిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఆకుకూరలు, కూరగా యలు, తదితర పోషకాలతో తయారు చేసిన వంట కాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు.

## సొంతింటి కల నెరవేర్చుకోవాలి



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ నాగరాజు

సంజామల(కోవెలకుంట్ల): నవరత్నాలు– పేదలం దరికీ ఇళ్ల పథకం కింద పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టి సొంతింటి కల నెరవేర్చుకోవాలని స్పెషల్ ఆఫీసర్, మార్క్‌ఫెడ్ డీఎం నాగరాజు సూచించారు. సంజామల మం డలం పేరుసోముల జగనన్న కాలనీలో జరుగు తున్న పక్కాగృహాల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. కాలనీలో 115 మంది లబ్ధి దారులకు పక్కాగృహాలు మంజూరు కాగా 80 మం ది ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని, ఇప్పటి వరకు 20 ఇళ్లు పూర్తి అయ్యాయని హౌసింగ్ ఏఈ బాలుడు ప్రసాద్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కాగృహానికి ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 1.80 లక్షలతో పాటు ఉచితంగా 20 టన్నుల ఇసుక, రాయితీపై సిమెంట్, ఇనుప కడ్డీలు, గృహ నిర్మాణ సామాగ్రి అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రమేష్, పర్మిఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ విజేత ప్యాపిలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు, దాతలు

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో వెల సిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయి నిర్వహించిన కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ స్థానాల్లో వరుసగా ప్యాపిలి జట్టు, మహానంది మండలం తిమ్మాపురం , సిమెంట్ నగర్, బండి ఆత్మకూరు, బేతంచెర్ల హనుమాన్ నగర్ జట్టు కైవసం చేసుకున్నాయి. దాతలు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, పురు షోత్తం, దస్తగిరి, జయరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాబులెడ్డి, సాలు బోయిన నాగరాజు సహకారం తో రూ. 25 వేలు, రూ.20 వేలు, రూ. 15 వేలు, రూ.10 వేలు, రూ. 5 వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గూని నాగ రాజు, రమణ, రామానాయుడు, నిరంజన్, తిరు మలేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి, మధు పాల్గొన్నారు.

## 'పది' పరీక్షలకు సర్వం సిద్ధం



పది పరీక్షల ఏర్పాట్లపై చర్చిస్తున్న తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంఈఓ సోమశేఖర్

బేతంచెర్ల: పదవ తరగతి పరీక్షలు 3వ తేదీన జరగ నున్న నేపథ్యంలో అధికారులు సర్వం సిద్ధం చేస్తు న్నారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, డీటీ సత్యదేవ్ ఆధ్వర్యంలో పరీక్షల ఏర్పాట్లపై చర్చిం చారు. మండల కేంద్రం బేతంచెర్ల పట్టణంలో సెం ట్‌జాన్స్, గ్రేస్, శ్రీనారాయణ, సుమేధా హైస్కూలు, మండలంలోని సిమెంట్‌నగర్, ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబం ధించి 1047 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రవుతారని ఎంఈఓ సోమశేఖర్ తెలిపారు.

అవుకు: మండలంలో మొత్తం 552 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ శ్రీధర్ రావు తెలిపారు. అయితే మండల పరిధిలోని మంగంపేట గ్రామం నుంచి అవుకు పట్టణానికి సరైన రవాణా సౌకర్యం లేనందున ఆ గ్రామానికి చెందిన 12 మంది విద్యార్థులు బనగానపల్లె కేం ద్రాల్లో పరీక్షలు రాస్తారన్నారు. ఉదయం 8.45 గం టలకు విద్యార్థులు పరీక్షల కేంద్రాలకు చేరుకోవాల ని, 9.30 గంటల తర్వాత అనుమతించమని చెప్పారు.

**పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు**

కొలిమిగుండ్ల: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మం డలంలో పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ జిలానిబాషా తెలిపారు. కొలిమిగుండ్ల ఉన్నత పాఠ శాల మోడల్ స్కూల్, అంకిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, మూడు కేం ద్రాల్లో 32 మంది ఇన్విజిలేటర్లను నియమించామ న్నారు. కొలిమిగుండ్ల సెంటర్ 150, మోడల్ స్కూల్ 280, అంకిరెడ్డిపల్లె 240 చొప్పున మొత్తం 670 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఆయన తెలిపారు.

## చురుగ్గా అభివృద్ధి పనులు



పూర్తి కావచ్చిన గ్రామ సచివాలయ భవనం



నిర్మాణంలో ఉన్నత పాఠశాల ప్రహరీ



సీసీ రోడ్డు నిర్మించిన దృశ్యం

కొలిమిగుండ్ల:వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. ప్రత్యేకించి ప్రత్యే కించి సచివాలయాలతో పల్లెల్లో పట్టణ శోభ సం తరించుకుంది. మండల పరిధిలోని గొర్విమానుపల్లె లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. రూ.40 లక్షలతో చేపట్టిన సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయి. 17 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రధాన సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారి చొరవతో అల్ట్రాటెక్ సిమెంట్ కం పెనీ సామాజిక బాధ్యత కింద రూ.35 లక్షలతో 250 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు పనులు పూర్త య్యాయి. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీతో పాటు మంచినీటి పైపులైన్ పనులు పూర్తి చేశారు. అదే విధంగా రూ.5లక్షలతో శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టారు. రెండో విడత నాడు–నేడు పథకం కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.66 లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### ముగిసిన బండలాగుడు పోటీలు

ప్యాపిలి: మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు శని వారం ముగిశాయి. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలానికి చెందిన చిన్నన్న వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 30 వేలు గెలుచుకున్నాయి. గుత్తి మండలం వెంగన్నపల్లెకి చెందిన మల్లికార్జున వృషభాలు ద్వితీయ స్థానం లో నిలిచి రూ. 25 వేలు, పత్తికొండ మం డలం పుచ్చకాయలమడ గ్రామానికి చెందిన రంగ స్వామి వృషభాలు తృతీయ స్థానంలో నిలిచి రూ. 20 వేలు చొప్పున గెలుచు కున్నాయి. అలాగే నాలుగో స్థానంలో నిలిచిన ప్యాపిలి మండలం ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన అనిల్ వృషభాలు రూ. 15 వేలు, ఐదో స్థానంలో నిలిచిన వెంగన్న పల్లె గ్రామానికి చెందిన రామాం జనేయులు వృషభాలు రూ. 10 వేలు, పెద్దపసుపుల గ్రామానికి చెందిన వేణు గోపాల్ వృషభాలు ఆరో స్థానంలో నిలిచి రూ. 5 వేలు చొప్పున గెలుచుకున్నాయి.